గేట్ దాటితే ఇదిగో రూటు!

ఉన్నత విద్యకు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు గేట్ ఇప్పుడు ప్రధాన ప్రవేశ మార్గంగా మారింది. ఇందులో మంచి ర్యాంక్ సాధిస్తే ఉత్తమ విద్యాసంస్థల్లో ఉపకారవేతనంతో పీజీ చేసుకోవచ్చు. చక్కటి జీతంతో జాబ్‌లో చేరిపోవచ్చు. గేట్ నిర్వహణ ఇటీవల ముగిసింది. కొత్త అభ్యర్థులు, మెరుగైన ర్యాంక్ కోసం మళ్లీ పరీక్ష రాసినవారు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గేట్ ర్యాంక్ ఆధారంగా అందుబాటులో ఉన్న ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల గురించి అభ్యర్థులు తగిన అవగాహన ఏర్పరచుకోవాలి. అప్పుడే గేట్ తర్వాత ఏం చేయాలనే ప్రశ్నకు సరైన సమాధానం లభిస్తుంది. ప్రయోజనకరమైన నిర్ణయం తీసుకోడానికి వీలుంటుంది.

గేట్ రాసే అభ్యర్థులు రెండు ప్రయోజనాలను ఆశిస్తారు. మొదటిది ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగావకాశాల కోసం అనుకుంటే రెండోది ఉన్నత స్థాయి చదువుల కోసం (ఎంటెక్/ ఎంఎస్, పీహెచ్‌డీ).

గేట్ ఫలితాల ఆధారంగా అనేక ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూస్) తమ సంస్థల్లోని ఇంజినీరింగ్ విభాగాల్లో ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి. ఈ సంస్థలు గేట్ స్కోరు/ ర్యాంకుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి, తరువాత గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ఆధారంగా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తున్నాయి.

చాలామంది ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలపై ఆసక్తి పెంచుకోవడానికి ప్రధాన కారణం ఉద్యోగ భద్రతగా చెప్పవచ్చు. ఇక్కడ జీతభత్యాలు ఏడాదికి రూ.12 లక్షల వరకు లభిస్తాయి. తమకు సంబంధించిన రంగాల్లో (కోర్ సెక్టార్) పనిచేసే అవకాశం ఉంటుంది. దీంతోపాటు ఉత్సాహపరిచే పని వాతావరణం వీటిలో ఉంటుంది. ఇంజినీరింగ్ కోర్సుల్లో సంపాదించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే అవకాశం రావటం మరో అనుకూలాంశం.

వై.వి. గోపాలకృష్ణమూర్తి
ACE ఇంజినీరింగ్ అకాడమీ

ప్రభుత్వరంగ సంస్థలు గేట్‌కు 70% నుంచి 85% వరకు వెయిటేజీని ఇస్తున్నాయి. మిగతా వెయిటేజీని గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలకు ఇస్తాయి. ఎన్‌టీపీసీలో 85% వెయిటేజీ గేట్ స్కోరుకు, 5% వెయిటేజీ గ్రూప్ డిస్కషన్‌కు, 10% వెయిటేజీని ఇంటర్వ్యూకు ఇస్తున్నారు. బీహెచ్‌ఈఎల్‌లో 75% వెయిటేజీ గేట్ స్కోరుకూ, 25% ఇంటర్వ్యూకూ కేటాయిస్తున్నారు.

ఉపకార వేతనం

సంబంధిత సబ్జెక్టుల్లో లోతైన అవగాహన, ఉన్నత విద్యార్హతల కోసం విద్యార్థులు ఎంటెక్/ ఎంఎస్‌లో చేరాలనుకుంటారు. మంచి ప్రాంగణ నియామకాలూ, ఉన్నత పరిశోధన (పీహెచ్‌డీ) అవకాశాల కోసం, అధ్యాపక రంగంలో ప్రవేశం కోసం కూడా పీజీపై మొగ్గు చూపిస్తుంటారు. గేట్ స్కోరు ఆధారంగా ఎంటెక్ ఎక్కడ చేసినా ఉపకార వేతనంగా నెలకు రూ.12,400 ఇస్తారు.

పీజీకి దరఖాస్తు చేస్తున్నారా?

పీజీకి దరఖాస్తు చేసుకునే ముందు ఈ కింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. ■ ఎంచుకునే కళాశాల విశిష్టత ■ ఎంచుకునే బ్రాంచి/ స్పెషలైజేషన్ ప్రాముఖ్యం. ■ ప్రాంగణ నియామక అవకాశాలు ■ ఏవిధమైన ఉద్యోగాన్ని చేయాలనుకుంటున్నారు? (సాఫ్ట్‌వేర్/ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్/ కోర్) ■ విశ్వవిద్యాలయం/ కళాశాల ఉండే ప్రదేశం, నివాస, రవాణా సౌకర్యాలు ■ పారిశ్రామిక సంస్థలతో పరిశోధన, కన్సల్టింగ్ సంబంధాలు ■ ఎంటెక్ ప్రోగ్రాం ఐఐఎస్‌సీ, ఐఐటీలు, ఎన్‌ఐటీలు, విశ్వవిద్యాలయాలు, కొన్ని ప్రైవేటు కళాశాలల్లో ఉంటుంది. ఈ కళాశాలల్లో మెరిట్ పద్ధతిలో గేట్ స్కోరు ఆధారంగా అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తారు. ■ గేట్ స్కోరు ఆధారంగా అభ్యర్థులు నాణ్యమైన కళాశాలలను ఎంచుకునే ప్రాధాన్య క్రమాన్ని పరిశీలిస్తే మొదట ఐఐఎస్‌సీ తర్వాత వరుసగా ఐఐటీలు, ఎన్‌ఐటీలు, విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు కళాశాలలు ఉంటాయి.

ఐఐఎస్‌సీ/ ఐఐటీల్లో..

◗ సహజంగా ఎంటెక్ చేయాలనుకునేవారి మొదటి ప్రాధాన్యం ఐఐఎస్‌సీ/ ఐఐటీలు.

◗ కొన్ని ఐఐటీల్లో గేట్ స్కోరుతో పాటు రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపిక విధానం స్పెషలైజేషన్ బట్టి మారే అవకాశముంది.

◗ గత సంవత్సరం కటాఫ్ స్కోరులను ఆధారంగా చేసుకుని ప్రతి ఐఐటీకీ వేరువేరుగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు వివరాలకు, గత సంవత్సర కటాఫ్ స్కోరు కోసం ఆయా కళాశాలల వెబ్‌సైట్‌లను పరిశీలించవచ్చు.

◗ ఐఐటీ/ ఎన్‌ఐటీలు, కొన్ని విశ్వవిద్యాలయాల్లో కొన్ని సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ కోటాలో కూడా ఉంటాయి. వీటిని కూడా మెరిట్ పద్ధతిలో గేట్ స్కోరు ఆధారంగా ఇస్తారు. ఈ పద్ధతి ద్వారా సీటు పొందిన విద్యార్థులకు ఉపకారవేతనం లభించే అవకాశం ఉండదు. కానీ, ఈ పద్ధతిలో సీటు పొందే అభ్యర్థులు తక్కువగా ఉండటం వల్ల మంచి కళాశాలలో చేరే వీలుంటుంది. ఆర్థిక వనరులు ఉన్నవారు ఈ విధంగా కోరుకున్న స్పెషలైజేషన్‌ను మంచి కళాశాలలో పొందవచ్చు.

చాలా ఐఐటీల్లో గేట్ స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంఎస్ విద్యార్థులను ఎంపిక చేస్తారు. దీని కాలవ్యవధి రెండేళ్ల కన్నా ఎక్కువగా ఉంటుంది. కానీ ఉద్యోగావకాశాలు సమానంగానే ఉంటాయి. కాబట్టి, ఎంటెక్ సీటు సరైన కళాశాలలో రానివారు దీనికి ప్రాధాన్యమిస్తారు. రిసెర్చ్ మీద అభిరుచి ఉండి, భవిష్యత్తులో పీహెచ్‌డీ చేయాలనుకున్న విద్యార్థులకు ఇదో మంచి అవకాశం.

ఏ పీఎస్‌యూ? ఏ బ్రాంచి?

కొన్ని పీఎస్‌యూలు నిర్దిష్ట ఇంజినీరింగ్ బ్రాంచిల అభ్యర్థుల గేట్ స్కోరునే ఉద్యోగాలకు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. అవేమిటంటే..

◗ **పవర్‌గ్రిడ్:** ఈఈ, ఈసీ, సీఎస్, సీఎస్. ◗ **వైజాగ్ స్టీల్ (ఆర్‌ఐఎన్‌ఎల్):** ఈఈ, ఎంఈ, ఎంటీ. ◗ **సెయిల్:** ఎంఈ, ఎంటీ, ఈఈ, సీహెచ్, ఐఎన్, ఎంఎన్. ◗ **ఐఓసీఎల్:** సీహెచ్, సీఈ, సీఎస్‌ఐటీ, ఈఈ, ఈసీ, ఐఎన్, ఎంఈ, ఎంటీ. ◗ **ఓఎన్‌జీసీ:** ఎంఈ, సీఈ, ఈఈ, ఈసీ, ఫిజిక్స్, ఐఎన్, సీహెచ్, కెమిస్ట్రీ, మేథ్స్, పీఈ, సీఎస్‌ఐటీ ◗ **ఎన్‌టీపీసీ:** ఈఈ, ఎంఈ, ఈసీ, ఐఎన్, ఎంఎన్ ◗ **బీహెచ్‌ఈఎల్:** ఎంఈ, ఈఈ ◗ **గెయిల్:** ఎంఈ, ఈఈ, ఐఎన్, సీఈ, సీహెచ్ ◗ **ఎంటీఎన్‌ఎల్:** సీఈ, ఈఈ, ఈసీ ◗ **హెచ్‌ఏఎల్:** ఎంఈ, ఈఈ, ఈసీ

ఎన్‌ఐటీల్లో సీటు పొందడమెలా?

దేశంలో ఉన్న ఎన్‌ఐటీలకు అనేక ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో సీసీఎంటీ (సెంట్రలైజ్‌డ్ కౌన్సెలింగ్ ఫర్ ఎంటెక్) పద్ధతి ద్వారా ఏటా ఎంటెక్ ప్రవేశాలను నిర్వహిస్తారు. ఈ సీసీఎంటీ రిజిస్ట్రేషన్ ఏప్రిల్ రెండో వారంలో మొదలయ్యే అవకాశముంది.

■ సీసీఎంటీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయిన తర్వాత ఎంచుకున్న విద్యాసంస్థలను ప్రాధాన్యం ఆధారంగా వరుసక్రమంలో నింపాలి. ఈ ఎంపికను మూడు విడతల్లో నిర్వహిస్తారు. ఈ మూడు విడతల్లో సీటు లభించకపోయినా, నచ్చిన సీటు రాకపోయినా స్పాట్ రౌండ్‌కు వెళ్లే అవకాశముంది. ఈ రౌండ్‌ను ఆయా ఎన్‌ఐటీలు వేర్వేరుగా నిర్వహిస్తాయి. ఇది ఒక అదృష్ట అవకాశం. కొన్నిసార్లు తగిన స్కోర్ లేకపోయినా మంచి కళాశాలలో సీటు లభించే అవకాశం ఉంది.

గేట్ ర్యాంకు (జనరల్)	సీటు లభించే అవకాశమున్న కళాశాల
2000 వరకు	ముఖ్యమైన ఎన్‌ఐటీల్లో
3500 వరకు	మిగిలిన ఎన్‌ఐటీల్లో

■ కొన్ని విశ్వవిద్యాలయాలు గేట్ స్కోరును పరిగణనలోకి తీసుకోకుండా ప్రత్యేకంగా పరీక్ష పెట్టి, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తాయి. అలాంటి వాటిలో దిల్లీ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఐఐఐటీలు, పుదుచ్చేరి యూనివర్సిటీ మొదలైనవి ఉన్నాయి. ■ ఈ మధ్యకాలంలో చాలామంది విద్యార్థులు గేట్‌ను ఉద్యోగం కోసం మాత్రమే రాస్తున్నారు. పైగా ఈ స్కోరు మూడేళ్ల వరకు చెల్లుబాటు ఉంటుంది. కాబట్టి రాసే ప్రతి అభ్యర్థీ ఎంటెక్‌లో చేరడం లేదు. కాబట్టి పైన తెలిపిన కటాఫ్ ర్యాంకులు 25% వరకు మారే అవకాశముంది. ■ గేట్ స్కోరు ఆధారంగా కొన్ని ఇతర దేశాల్లో (సింగపూర్, జర్మనీ) ఎంటెక్/ ఎంఎస్ కోర్సులో చేరే అవకాశం కూడా ఉంది. ■ అభ్యర్థులకు ఐఐటీ/ ఎన్‌ఐటీల్లో కచ్చితంగా సీటు లభిస్తుందని నమ్మకం లేకపోతే ఐఐఐటీలు, యూనివర్సిటీలకు కూడా దరఖాస్తు చేసుకుంటే మంచిది. అన్నా యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ), బిట్స్, పీఎస్‌జీ (కోయంబత్తూరు) మొదలైన వాటిని పరిశీలించవచ్చు. ■ తెలుగు రాష్ట్రాల్లో జేఎన్‌టీయూ హెచ్, జేఎన్‌టీయూకే, జేఎన్‌టీయూఏ, ఓయూ, ఎస్‌వీయూ, కేయూ, ఆంధ్రా యూనివర్సిటీల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ■ గేట్ ఉత్తీర్ణత సాధించనివారికి పీజీఈసెట్ (తెలుగు రాష్ట్రాలు), టాన్‌సెట్ (తమిళనాడు) రాసే అవకాశం కూడా ఉంది. వీటి ద్వారా ఆయా రాష్ట్రాల్లోని స్థానిక కళాశాలలో ఎంటెక్ సీటు పొందవచ్చు. కానీ ఉపకార వేతనం లభించదు. ■ ఒకటో రెండో కళాశాలలకు కాకుండా సుమారు పది కళాశాలలకు దరఖాస్తు చేసుకుంటే మంచిది. అలా చేస్తే మంచి కళాశాలలో, నచ్చిన స్పెషలైజేషన్ లభించే అవకాశం ఉంటుంది. ■ కౌన్సెలింగ్ సమయంలో సీనియర్ల నుంచీ, తెలిసిన అధ్యాపకుల నుంచీ సలహా తీసుకుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది.

గేట్-2017: పీఎస్‌యూల కటాఫ్ మార్కులు

పేరు	బ్రాంచి	జనరల్	ఓబీసీ	ఎస్‌సీ	ఎస్‌టీ	పీడబ్ల్యూడీ
ఎన్‌టీపీసీ	ఈఈ	62.84	59.6	44.35	48.98	31.59
	ఎంఈ	81.02	77.26	69.76	62.94	41.89
	ఈసీ	65.95	64.52	56.08	51.28	45.23
	ఐఎన్	72.35	71.01	60.01	47.02	34.01
	సీఈ	82.43	75.85	64.04	66.84	40.11
బీహెచ్‌ఈఎల్	ఈఈ	67.05	--	50.24	48.13	--
	ఎంఈ	84.43	--	72.49	61.58	--
బీపీసీఎల్	ఎంఈ	73	71	54	47	35
ఎన్‌బీసీసీ	సీఈ	83.41	--	70.09	64.34	30.19
	ఈఈ	64.65	--	--	--	--
హెచ్‌ఏఎల్ ఎంటీ (టెక్)	ఎంఈ	81.44	76.61	69.04	62.96	--
	ఈసీ	62.81	57.04	48.76	42.03	46.15
	ఈఈ	68.01	61.56	48.11	52.6	49.83
	సీఈ	75.86	70.27	58.53	58.1	58.9
హెచ్‌ఏఎల్ డీటీ	ఎంఈ	77.27	73.18	60.46	46.92	--
	ఈసీ	59.27	53.45	42.66	--	--
	ఈఈ	61.88	58.46	46.41	--	--
గెయిల్	కెమికల్	73.01	70.02	67.37	60.71	45.67 (ఓహెచ్)
	ఎంఈ	86.26	84.09	--	67.38	24.34 (హెచ్‌హెచ్)
	ఈఈ	67.35	64.67	53.62	52.95	--
	ఐఎన్	73.01	71.67	--	42.69	--
	సీఈ	84.4	80.13	--	66.84	--
	బీఐఎస్	71.78	69.18	60.05	--	--

గేట్ ర్యాంకు (జనరల్)	సీటు లభించే అవకాశమున్న కళాశాల
175 వరకు	ఐఐఎస్‌సీ బెంగళూరు
300 వరకు	ముఖ్యమైన ఐఐటీల్లో ప్రాచుర్యమున్న బ్రాంచ్‌లు
300-1000	ముఖ్యమైన ఐఐటీల్లో మిగిలిన బ్రాంచ్‌లు, కొత్త ఐఐటీల్లో ప్రాచుర్యమున్న బ్రాంచ్‌లు
1000-2500	కొత్త ఐఐటీల్లో మిగిలిన బ్రాంచ్‌లు

ఇది కొందరు పూర్వ విద్యార్థులు ఇచ్చిన సమాచారం ఆధారంగా రూపొందించింది. ఇది ఏటా మారే అవకాశం ఉంది. రిజర్వేషన్ ఉన్నవారికి స్కోర్ తేడాలు ఉంటాయి. ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులు 10,000 ర్యాంకు వరకు ఐఐటీల్లో సీటు పొందే వీలుంది.

● ఎన్‌ఐటీఐఈ (ముంబయి) కళాశాలలో పీజీడీఐఈ, పీజీడీఎంఎం, పీజీడీపీఎం కోర్సులు (రెండేళ్లు) చేయడానికి గేట్ స్కోరు, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. మేనేజ్‌మెంట్‌లో అభిరుచి ఉన్న ఇంజినీరింగ్ పట్టభద్రులకు ఇది ఒక సువర్ణావకాశం. ఈ కళాశాలలో కోర్సు చేస్తే మంచి ఉద్యోగావకాశం (సంవత్సరానికి సరాసరి రూ.16 లక్షలు) లభిస్తుంది. ఈ సంస్థ ఐఐఎంలకు సమానం.

పరీక్ష తర్వాత పోల్ ఎక్కితే లైన్‌క్లియర్!

ఐటీఐ లేదా ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసుకున్న అభ్యర్థుల కోసం భారీ ఉద్యోగ ప్రకటన వెలువడింది. రాతపరీక్ష దాటి విద్యుత్ స్తంభం ఎక్కేస్తే ఉద్యోగంలో చేరిపోవచ్చు. ఈ అరుదైన అవకాశానికి పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. రాతపరీక్షలో మంచి మార్కులు పొందడానికి మొదటి రోజు నుంచే అభ్యర్థులు శ్రమించాలి.

తెలంగాణలోని విద్యుత్తు పంపిణీ కేంద్రం ఉత్తర విభాగం (టీఎస్‌ఎన్‌పీడీసీఎల్) 2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఎలక్ట్రిక్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఒకేషనల్ కోర్సు పూర్తిచేసుకున్నవారు ఈ పోస్టులకు అర్హులు. రాత పరీక్షలో ప్రతిభ చూపి, విద్యుత్తు స్తంభం ఎక్కగలిగితే ఉద్యోగం ఖాయమైనట్లే. దరఖాస్తును ఆన్‌లైన్‌లోనే పంపాలి.

అర్హత: పదోతరగతి అనంతరం ఎలక్ట్రికల్ లేదా వైర్‌మన్ ట్రేడ్‌లో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి. లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్ ఒకేషనల్ కోర్సు పాసై ఉండాలి.

వయసు: జనవరి 1, 2018 నాటికి కనిష్ఠంగా 18, గరిష్ఠంగా 35 ఏళ్లలోపు ఉండాలి. ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీలకు అయిదేళ్ల గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఎంపిక విధానం: రాతపరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపికచేస్తారు. జూనియర్ లైన్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోల్ ఎక్కగలిగిన సామర్థ్యం ఉండాలి. స్తంభం ఎక్కలేనివాళ్లు ఈ పోస్టులకు అనర్హులు.

››› రాతపరీక్ష తీరు

పరీక్షలో 80 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 80 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రశ్నలు తెలుగు, ఇంగ్లిష్ రెండు మాధ్యమాల్లోనూ వస్తాయి. ప్రశ్నపత్రంలో 65 ప్రశ్నలు ఐటీఐ/ ఒకేషనల్ కోర్సులోని

ఎలక్ట్రికల్ సబ్జెక్టుపై ఉంటాయి. మిగిలిన 15 ప్రశ్నలు జనరల్ అవేర్‌నెస్, న్యూమరికల్ ఎబిలిటీ విభాగాల నుంచి అడుగుతారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. పరీక్ష కేంద్రాలన్నీ జీహెచ్‌ఎంసీ- హైదరాబాద్, వరంగల్ పరిధిలో ఉంటాయి. పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఓఎంఆర్ పత్రంపై బ్లాక్ పెన్నుతో సరైన సమాధానం ఆప్షన్ ఉన్న వృత్తాన్ని పూరించాలి. వైట్‌నర్ ఉపయోగించకూడదు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గరిష్ఠంగా 20 మార్కుల వెయిటేజీ వర్తిస్తుంది. వీరు పని చేసిన కాలానికి ప్రతి ఆరు నెలలకు ఒక మార్కు చొప్పున వెయిటేజీలో కలుపుతారు.

››› అర్హత మార్కులు

పరీక్షలో అర్హత సాధించడానికి ఓసీలు 40, బీసీలు 35, ఎస్‌సీ, ఎస్‌టీలు 30 శాతం కనీస మార్కులు పొందాలి. మొత్తం పోస్టుల్లో 20 శాతం పోస్టులకు అందరూ అర్హులే. వీటికి లోకల్, నాన్ లోకల్ ఎవరైనా పోటీపడొచ్చు. మిగిలిన 80 శాతం పోస్టులకు కేవలం లోకల్ అభ్యర్థులనే ఎంపిక చేస్తారు. రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెరిట్, రిజర్వేషన్ల ప్రాతిపదికన పోల్ టెస్టు నిర్వహిస్తారు. విజయవంతంగా విద్యుత్తు స్తంభం ఎక్కితే ఉద్యోగం వచ్చేసినట్లే. ఉద్యోగానికి ఎంపికైనవాళ్లకు రెండేళ్ల ప్రొబేషన్ ఉంటుంది. వేతన శ్రేణి: రూ. 15585 - 25200.

››› ప్రశ్నల సరళి

విద్యుత్తు, ఎలక్ట్రానిక్స్, ఏసీలో ప్రాథమికాంశాలు, బ్యాటరీలు, అయస్కాంతత్వం, ఎసీ, డీసీ మెషిన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు కొలతలు, విద్యుదుత్పత్తి తదితరాల నుంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. వీటితోపాటు జనరల్ నాలెడ్జ్ విభాగంలో వర్తమానాంశాలు, అంతర్జాతీయ సంబంధాలు, సంఘటనలు; జనరల్ సైన్స్, పర్యావరణం, విపత్తు నిర్వహణ; భారతదేశం, తెలంగాణ రాష్ట్రాల భౌగోళికాంశాలు, అర్థశాస్త్రం; భారత రాజ్యాంగం, రాజకీయవ్యవస్థ; భారత స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ - చరిత్ర, కళలు, నాగరికత, సమాజం, వారసత్వ సంపద; తెలంగాణ రాష్ట్ర విధివిధానాలు, పథకాలు మొదలైన వాటిపై ప్రశ్నలడుగుతారు. ఇవి సాధారణంగా పదోతరగతి స్థాయిలోనే ఉంటాయి.

››› ముఖ్యమైన తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: ఫిబ్రవరి 22 నుంచి

ఫీజు: దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా రూ. వంద ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజుగా చెల్లించాలి. దీంతోపాటు రూ.120 పరీక్ష ఫీజు చెల్లించాలి. అయితే ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, దివ్యాంగులు పరీక్ష ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఫీజు చెల్లించడానికి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు చివరి తేదీ మార్చి 19. హాల్ టికెట్లను ఏప్రిల్ 2 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 8 (ఉదయం 10:30 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు) పరీక్ష నిర్వహిస్తారు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, హైదరాబాద్

పోస్టులు: ఒప్పంద ప్రాతిపదికన పీఎంఏ హెడ్- 1, డిప్యూటీ పీఎంఏ హెడ్- 3, థిమాటిక్ ఎక్స్‌పర్ట్- 11. **అర్హతలు:** ఏదైనా డిగ్రీ, పీజీ, సంబంధిత రంగంలో పని అనుభవం. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేదీ:** 06.03.2018. **వెబ్‌సైట్:** www.nird.org.in

ఐవోసీఎల్, రిఫైనరీ డివిజన్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్- గుజరాత్, హల్దియా, బంగాయ్‌గావ్, గువాహటి, పారాదీప్, పానిపట్ రిఫైనరీల్లో జేఈఏ ఖాళీలు. **పోస్టులు:** జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్, జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ తదితరాలు. **ఖాళీల సంఖ్య:** 201. **అర్హత:** ఐటీఐ, ఇంజినీరింగ్ డిప్లొమా, బీఎస్సీతో పాటు పని అనుభవం. **వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య. **ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేదీ:** 10.03.2018. **వెబ్‌సైట్:** www.iocl.com

ఎయిర్ ఇండియాలో క్యాబిన్ క్రూ

పోస్టులు: నార్తర్న్ రీజియన్ (దిల్లీ)- 450, వెస్టర్న్ రీజియన్ (ముంబయి)- 50. **అర్హత:** 10+2, ఏడాది పని అనుభవం ఉండాలి. **వయసు:** 18 నుంచి 35 ఏళ్ల మధ్య. **ఎంపిక:** మెడికల్, రాతపరీక్షల ద్వారా. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేదీ:** 12.03.2018. **వెబ్‌సైట్:** www.airindia.in

వాక్ - ఇన్స్

కేంద్రీయ విద్యాలయ పికెట్, సికింద్రాబాద్

పోస్టులు: ఒప్పంద ప్రాతిపదికన పీజీటీ, టీజీటీ, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్, పీఆర్‌టీ, డాక్టర్, నర్స్, కౌన్సెలర్, యోగా ఇన్‌స్ట్రక్టర్, మ్యూజిక్/ డ్యాన్స్/ క్రాఫ్ట్ టీచర్, గేమ్స్/ స్పోర్ట్స్ కోచ్, జర్మన్ టీచర్, డేటా ఎంట్రీ ఆపరేటర్. **అర్హతలు:** ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, డీఈడీ, బీఈడీ, సీటెట్ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేదీ:** 28.02.2018. **వేదిక:** కేంద్రీయ విద్యాలయ పికెట్, సెకండరీ బ్లాక్, సికింద్రాబాద్. **వెబ్‌సైట్:** www.kvpicket.edu.in

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, తెలంగాణ

పోస్టులు: జావా/ డాట్ నెట్- ప్రాజెక్ట్ లీడర్/ సాఫ్ట్‌వేర్ డెవలపర్/ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, నెట్‌వర్కింగ్ అడ్మినిస్ట్రేషన్, సీనియర్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ ఇంజినీర్ తదితర పోస్టులు. **అర్హతలు:** బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, ఎంసీఏ, ఎంఎస్సీ, సంబంధిత రంగంలో పని అనుభవం.

ఇంటర్వ్యూ తేదీ: 24.02.2018. **వేదిక:** సీజీజీ, రోడ్ నెం.25, జూబ్లీ హిల్స్, హైదరాబాద్. **వెబ్‌సైట్:** https://cgg.gov.in/careers/

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.